ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 229 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 29 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



విలేకరుల సమావేశం మాట్లాడు తున్న కేంద్ర మంత్రి ఇతర అధికారులు

## హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పరిశీలించిన


# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

శేరిలింగంపల్లి : నవంబర్ 28, (ప్రభాత ఉదయం ) హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులను తనిఖీ చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఆయనతో పాటు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్. గోపాలకృష్ణన్ దక్షిణ మధ్య రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.ఎస్.పి సందీప్ జైన్ దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ. శ్రీధర్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొని పనులను పరిశీలించారు. స్టేషన్‌లోని నిర్మాణంలో ఉన్న ప్రదేశాలను సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నూతన స్టేషన్ భవనం 12 మీటర్ల ఎఫ్.ఓ.బి, ప్లాట్‌ఫామ్ తోపాటు సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కేంద్ర మంత్రి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని అన్నారు. తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునిక సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణీకులకు సౌకర్యంగా ఉండేలా ఇటీవల ప్రధానమంత్రి చర్లపల్లి కొత్త రైల్వే టెర్మినల్‌ను కూడా ప్రారంభించారన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిని 720కోట్ల రూపాయలతో పనులు చేపట్టామని పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ స్టేషన్‌ను కూడా 350 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని కాచిగూడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి ప్రణాళిక ఆమోదం దశలో ఉందని వివరించారు. హైదరాబాద్ పట్టణ ప్రాంతంలోని హఫీజ్‌పేట,



హైటెక్ సిటి రైల్వే స్టేషన్ పనులు పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇతర అధికారులు.

హైటెక్ సిటీ, మలక్‌పేట వివిధ రైల్వే స్టేషన్లను కూడా పునరాభివృద్ధి చేస్తున్నామని వచ్చే ఏడాది పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మొదటి దశలో భాగంగా హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను 25.93 కోట్లతో అంచనాలతో అత్యాధునిక నిర్మాణాలు ప్రయాణీకుల సౌకర్యాలతో పునరాభివృద్ధి చేస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. రెండవ దశలో భాగంగా పాత స్టేషన్ భవన పునరుద్ధరణ మరియు ఇతర పనులను రూ. 10 కోట్లతో చేపడతామని పేర్కొన్నారు. ఈ స్టేషన్ నుండి సికింద్రాబాద్, హైదరాబాద్, ఉమ్దానగర్ , ఫలక్‌నుమా , మేడ్చల్, ఘట్‌కేసర్‌లకు ప్రతిరోజూ దాదాపు 62 సబ్ అర్బన్ రైళ్లు తిరుగుతున్నాయని తెలియజేశారు. స్టేషన్‌కు రోజుకు 5400 మంది ప్రయాణికులకు వస్తున్నారని, ఇది మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అన్నారు. పనుల్లో భాగంగా 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి రెండు అదనపు లిఫ్టులు రెండు ఎస్కలేటర్లు వెయిటింగ్ హాల్ అదనపు టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారమ్ పై కప్పు పొడిగింపు దివ్యాంగజన సౌకర్యాలు మొదలైన వాటిని స్టేషన్‌లో కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీదర్ విశాఖపట్నం ముంబై కాకినాడ షిర్డీ నర్సాపూర్ తదితర ప్రాంతాల వైపు వెళ్లే 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు దసరా దీపావళి పండుగ సీజన్‌లో ముఖ్యంగా పశ్చిమ హైదరాబాద్‌లో నివసించే ప్రయాణికుల సౌకర్యార్థం హైటెక్ సిటీ స్టేషన్లలో స్టాప్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. చేవేళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హైటెక్ తాండూరు వికారాబాద్ హాఫీజ్‌పేట్ స్టేషన్ లను అమృత్ స్టేషన్లుగా ఆధునీకరిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రయాణీకుల సౌకర్యాలను మెరుగుపరచడానికి ముందస్తు చర్యలు తీసుకున్నందుకు రైల్వే అధికారులను అభినందించారు. పండుగ సీజన్‌లో హైటెక్ సిటీ స్టేషన్‌లో 16 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాప్‌లు ఏర్పాటు చేసినందుకు అభినందించారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్.ఎస్.పి చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సందీప్ జైన్ మీడియాకు వివరించారు.





## గోవాలో 77 అడుగుల

# శ్రీరాముడి కంచు విగ్రహం

## ప్రధాని మోడీ చేతుల మీదుగా ఆవిష్కరణ

గోవా, నవంబర్ 28 (ప్రభాత ఉదయం) దక్షిణ గోవా కనకోన పట్టణంలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం లో ఏర్పాటు చేసిన 77 అడుగుల ఎత్తైన శ్రీరాముని కంచు విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శు క్రవారంనాడు ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవం సందర్భంగా ఈ విగ్రహావిష్కరణ జరిగింది. సాధువులు, సంతులతో తనకున్న ఆధాత్మిత అనుబంధాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజలు తమ సంస్కృతితో మమేకమయ్యేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మఠం 550వ వార్షికోత్సవంపై ఆర్గనైజేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ ఎస్ ముకుంద్ కామత్ మాట్లాడుతూ, 15,000 మంది ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. శంకర్ మహదేవన్, అనూప్ జలోటా తదితర ప్రముఖ కళాకారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శ్రీ సంస్థాన్ గోకర్ణ పార్టగాలి జీవోత్తం మఠం తొలి సారస్వత బ్రాహ్మిణ్ వైష్ణవ మఠమని పీఎంఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. దక్షిణ గోవాలోని పార్టగాలిలో మఠం ప్రధాన కార్యాలయం ఉంది. 13వ శతాబ్దంలో జగద్గురు మధ్వాచార్యులు స్థాపించిన ద్వైత సిద్ధాంతాన్ని ఈ మఠం అనుసరిస్తుందని పేర్కొంది.

## ప్రతిష్ఠాత్మకంగా

# తెలంగాణ రైజింగ్ సమ్మిట్




### సమీపంలో మూడు హెలిప్యాడ్లు


### 10 జీబీపీఎస్‌తో నిరంతర ఇంటర్నెట్ సేవలు

### కట్టుదిట్టమైన భద్రత, అణువణువునా తనిఖీలు

### ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం) 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని ఫ్యూచర్ సిటీలో వచ్చే నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించనున్న ఈ సదస్సును విజయవంతం చేయడంపై అన్ని శాఖల సమన్వయ సమావేశాన్ని శుక్రవారం ఫ్యూచర్ సిటీలో నిర్వహించారు. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు హాజరు కానున్న ఈ సదస్సులో అతిథులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉ ండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమక్షంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

టి-ఫైబర్ ఆధ్వర్యంలో 10 గిగా బైట్స్ పర్ సెకండ్(జీబీపీఎస్) వేగంతో సదస్సు జరిగే రెండు రోజుల పాటు నిరంతర ఇంటర్నెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. దీని ద్వారా సుమారు 10వేల మందికి వైఫై ఉచితంగా లభిస్తుంది. సదస్సు ప్రాంగణానికి అనుమతి ఉన్న వారికి మాత్రమే వైఫై పాస్‌వర్డ్ ఇస్తారు. సదస్సు సమీపంలో 3 హెలిప్యాడ్‌లను నిర్మించారు. సదస్సుకు చేరుకోవడానికి వీలుగా హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారి నుంచి ఫ్యూచర్ సిటీ అథారిటీ వరకు రహదారులను మరమ్మతు చేస్తున్నారు.



## పంచాయితీ ఎన్నికలకు

# లైన్ క్లియర్

### ఈ దశలో స్టే విధించలేమని స్పష్టీకరణ

### తామే ఎన్నికలు నిర్వహించాలని..స్టే ఎలా విదిస్తాం

### పిటిషనర్‌ను ప్రశ్నించిన ధర్మాసనం

హైదరాబాద్, నవంబర్ 28 (ప్రభాత ఉదయం) పంచాయతీ ఎన్నికల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. సబ్ క్యాటగిరీ రిజర్వేషన్ లేనందుకు మీరు ఎన్నికలు రద్దు చేయాలని కోరుకుంటున్నారా..? అని పిటీషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ జీవో- 46పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. 42 శాతం రిజర్వేషన్ జీవో విచారణ సమయంలో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తామే చెప్పినట్లు హైకోర్టు గుర్తు చేసింది. గతంలో 2009లో ఇదే తరహా పరిస్థితి వచ్చినప్పుడు జీహెచ్ఎంసీ ఎలక్షన్‌ను రద్దు చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలపగా.. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చాక కోర్టుల జోక్యం ఉండకూడదని ఈసీ అడ్వొకేట్ చెప్పుకొచ్చారు. అయితే, ఈ దశలో తాము ఎలాంటి జోక్యం చేసుకోలేమని మరోసారి స్పష్టం చేసింది.



నామినేషన్ సెంటర్ ను పరిశీలిస్తున్న జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్ ఐఎఫ్ఎస్

## ఎన్నికల ప్రవర్తన నియమావలి

# పక్కాగా అమలు కావాలి

### గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు ఉ ండాలి:జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్ ఐఎఫ్ఎస్

### గ్రామపంచాయతీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డీసీపీ రాజమహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం

### ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్‌కు మొక్కలను అందించి స్వాగతం పలికిన కలెక్టర్, అదనపు కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం): జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు ఉండాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు, రవి కిరణ్ ఐఎఫ్ఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రవి కిరణ్ ఐఎఫ్ఎస్, ఎన్నికల పరిశీలకులు, కమిషనర్, ఈఎస్డి, మీసేవ, కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, నోడల్ అధికారులతో సమావేశామయ్యారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు, బ్యాలట్ బాక్సు, రవాణా, జోన్లు, రూట్, అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఎన్నికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కగా పాటించాలని సూచించారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరు శిక్షణ పూర్తి చేసుకొని ఉ ండాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకువాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ మాధురి షా, ఇంచార్జి డీపీవో, డిఆర్డీఓ వసంత, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్,

# నార్మ్ ఉద్యోగి, ప్రముఖ వాలీ బాల్ క్రీడాకారులు ఎం కె శ్యాంసన్

# పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం

బుద్వేల్, నవంబరు 28 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఉద్యోగి, రాష్ట్ర స్థాయి వాలీ బ్యానర్ క్రీడాకారుడు, నవ జ్యోతి యూత్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎం కె శ్యాంసన్ (బుజ్జన్న) శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్ ఆద్వర్యంలో ఆయన నివాసంలో బుజ్జన్న ను కలసి సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ అధ్యక్షులు ఎస్ జగదీశ్వర్ (జ్యోతి), అప్పారెడ్డి గూడెం భీమయ్య, మాజీ కౌన్సిలర్, క్లబ్ సీనియర్ సభ్యులు వై శ్రీధర్, సభ్యులు పి శ్రీ కృష్ణ, ఎం నాగ భూషణం, క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఎం కె శ్యాంసన్ తన క్రీడా ప్రతిభ తో రాజేంద్రనగర్ కే పేరు తీసుకు వచ్చారన్నారు. వాలీ బాల్ లో ఆయన మంచి క్రీడాకారుడన్నారు. తన ఆట తో నవ జ్యోతి యూత్ క్లబ్ కు పేరు తీసుకు రావడమే కాకుండ అనేక మందిని వాలీ బాల్ క్రీడాకారులు గా తయారు చేశారన్నారు. మృదు స్వభావిగా ఆయనకు పేరు ఉ ఒదన్నారు. బుజ్జన్న శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వై డానియల్, మాజీ అధ్యక్షులు పి ఈశ్వర్, బి పద్మారావు, ఎం సభ్యులు ఈ శ్రీకాంత్, ఎం ప్రవీణ్ కుమార్, ఎం వినయ్ కుమార్, ఎన్ రాధాకృష్ణ, మోహిన్, సుశీల్ కుమార్ లు



నవ జ్యోతి యూత్ క్లబ్ సీనియర్ సభ్యులు, వాలీ బాల్ క్రీడాకారులు ఎం కె శ్యాంసన్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు



ఎం కె శ్యాంసన్ ను సన్మానిస్తున్న నవ జ్యోతి యూత్ క్లబ్ సభ్యులు

పాల్గొన్నారు.

**శ్యాంసన్ చురుకైన వాడు : ఎం వై డానియల్**

దివంగత ఎం కృపయ్య, మేరీ కమల ల చిన్న కుమారుడు ఎం కె శ్యాంసన్ చురుకైన వాడని నవ జ్యోతి యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వై డానియల్ అన్నారు. శ్యాంసన్ కు దేవుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని దేవుణ్ణి వేడుకుంటున్నాని అన్నారు. శ్యాంసన్ ను సన్మానించిన వారిలో అన్న ఎం కె సోలోమన్, సుచరిత, అన్నీ, సందీప్, టీనా, అభినవ్, ఎం శైలజ, డాక్టర్ కె సురేందర్ రాజు, మోనికా (యు ఎస్ ఎ) , నితిన్ సోనిక, ప్రణీత్, ఎం కె శ్యాంసన్ సతీమణి సునీత, కుమారుడు కెన్ని జాన్సన్, ఎం నీరజ, డాక్టర్ జీవన్ జ్యోతి, పింకీ, నోబెల్, రింకి జాన్, దివంగత ఎం వై డేవిడ్ కుటుంబ సభ్యులు కరుణ డేవిడ్, జ్యోతి రాణి , దివంగత ఎం వై మోజెస్ కుటుంబ సభ్యులు సరోజిని మోజెస్, జాస్మిన్ (యు ఎస్ ఎ), ఎం సైమన్, బన్నీ, అహరోను,ఎం బ్యూలా, ఎస్ రిచర్డ్ సన్, ఎస్ రిచీ, లఎం జ్యోతి, ఎం బెన్ హర్, జాయ్ మెర్సీ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆండీ, ఎరిక్, సామ్యూల్ భక్తరాజ్, సోన్య, పెరల్, సామ్యూల్ అభిషేక్, ఎం వై డానియల్, జె డానియల్ జాషువా డానియల్, స్పందన, గ్రేకారోలిన్, జెస్సికా క్యాత్రిన్, గ్రేస్ పరిమళ రాహుల్, డాక్టర్ ఎం సతీష్ రాహుల్, జెనీత సుజన, జోస్థిత ప్రజ్ఞ తదితరులు ఉన్నారు.



## తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా మదగని బాలకృష్ణ, గుంజరి

రాజేంద్రనగర్, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎన్నికలను నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా మదగని బాలకృష్ణ, గుంజరి బాలకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు మాట్లాడుతూ... ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి త పస్ కృషి చేస్తుందన్నారు ,అదేవిధంగా టెట్ సమస్యను ఎన్ సి టి ఈ అధికారులు, తెలంగాణ ఎంపీ ల ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల మహిళా కన్వీనర్ విజయమ్మ, మండల కోశాధికారి అనిల్, మండల కార్యదర్శులు ఏంపి రాజు, శ్రీకాంత్ తపస్ సభ్యులు షాలిని , శైలజ తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

రాజేంద్రనగర్, నవంబర్ 28(ప్రభాత ఉదయం) సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమాలలో భాగంగా యూనిటీ ఫర్ మార్చ్ కార్యక్రమం రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. నారగూడెం మల్లారెడ్డి కన్వీనర్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రసాద్ నేషనల్ యూత్ డైరెక్టర్ తెలంగాణ, పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా అధ్యక్షులు, ఐసయ్య రంగారెడ్డి జిల్లా యూత్ ఆఫీసర్, ముఖ్య అతిథులు గా పాల్గొని జండా ఊపి యూనిటీ ఆఫ్ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ వలన 1947 స్వతంత్రం వచ్చినప్పుడు 650 సంస్థానాలను సంస్థానాలను విలీనం చేసిన ఘనత సర్దార్ పటేల్ కి దక్కిందని ఉక్కుమనిషి అనే పేరు ఆయన చేసిన పనులకు దృఢ సంకల్పం వల్లనే వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాలు నిజాం సంఖ్యలో నుండి విమోచన గావించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అభివృద్ధి పథంలో నడపడానికి ముందుకు రావాలని కోరారు. రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ... దేశానికి దశా దిశా చూపించే ఐపిఎస్ అధికారులు మన ప్రాంతం శివరాంపల్లిలోనే ట్రైనింగ్ పొందుతున్నారని ఈ ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని కొనియాడాలరు .ఈ కార్యక్రమం హైదర్ గూడ వై జంక్షన్ దగ్గర నుండి ప్రారంభమై 143 పిల్లర్ నెంబర్, ఈశ్వర్, థియేటర్, గోల్డెన్ ప్యాలెస్ హొటల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి పిల్లర్ నెంబర్ 144 సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు యూనిటీ మార్చ్ నిర్వహించారు. చౌరస్తాలో గల సర్దార్ పటేల్ విగ్రహానికి పూలమాలవేసి సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కాలేజ్ ఈకార్యక్రమంలోఅత్తాపూర్ బ్రాంచ్ యువతీ బ్రాంచ్ యువకులు, ఉషోదయ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు హైదర్ గూడ ,అత్తాపూర్ రాజేంద్రనగర్ యువకులు, బిజెపి నాయకులు టి. అంజన్ కుమార్ వైస్.శ్రీధర్ ఎం. కొమురయ్య ,పి. మల్లేష్ యాదవ్, కాడం సుధాకర్, సాబాద విజయకుమార్, గొరిగె రాజు, ఎస్ వెంకటేష్ పి. సందీప్, జయ ఆనంద్ రెడ్డి, యం.నగేష్, బిక్షపతి యాదవ్ కాకులారం కృష్ణ, కిరణ్ చారి, ఎస్ మణికంఠ, విజయ భాస్కర్ రెడ్డి, పిఎస్ మల్లారెడ్డి, ఎస్. లక్ష్మీనారాయణ రెడ్డి, కె.రవీందర్ రెడ్డి , యూత్ డిపార్ట్మెంట్ , యూత్ డిపార్ట్మెంట్ రామ్ చందర్ రావు,శ్రీశైలం పాల్గొన్నారు.

## నేడు మైలార్ దేవ్ పల్లి, హిమాయత్ సాగర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ, నవంబర్ 28(ప్రభాత ఉదయం) మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్, బృందావన్ కాలనీ ఫీడర్ పరిధిలలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మైలార్దేవ్పల్లి గ్రామం, ప్రగతి కాలనీ, మొగల్ కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో సరఫరా లో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

**హిమాయత్ సాగర్ లో**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సెక్షన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు సాయిరాం నగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సాయిరాం ఎంక్లేవ్, సాయిరాం నగర్, సాయి హర్ష కాలనీ, వికాస్ నగర్, విజేత సూపర్ మార్కెట్, ప్రగతి హొమ్స్, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మాధవి నగర్, కపిల్ నగర్, హీరా కాలనీ, సి వై ఆర్ కన్వెన్షన్, భాగ్యనగర్ ఓల్డ్ కాలనీ, కేంద్రీయ విహార్, మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు స్నేహిత హిల్స్ లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస్ 1,2, బ్రాడ్ వే హొటల్, స్టోన్ ఏజ్ అపార్ట్మెంట్స్, ఇండియన్ స్కూల్ రాయల్ ఓక్ ఫర్నిచర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి

# పక్కాగా అమలు కావాలి

**మొదటి పేజీ తరువాయి...**

బ్యాలెట్ బాక్స్, మెటీరియల్, ట్రాన్స్పోర్ట్, తదితర అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.అనంతరం రఘునాథ్ పల్లి, నీడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి అబ్జార్వర్ సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు.ఆయా పంచాయతీల కు ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచు, వార్డు సభ్యులు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు.



## జ్యోతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,నవంబర్28(ప్రభాత ఉదయం)మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డినగర్ ఎస్సీ,ఎస్టీ,బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన తోకల శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి,అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని వ్యాఖ్యానించారు.ఆయన ఆశయ సాధనకు, సిద్ధాంతాలకు,లక్ష్యాలకు అనుగుణంగా రాజకీయ నాయకులు,యువత విద్యార్థులు,ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్,స్టేట్ ప్రెసిడెంట్ కే.హరినాథ్,వైస్ ప్రెసిడెంట్ ఈ.నర్సింహ,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్,జనరల్ సెక్రెటరీ సి.విష్ణు,జాయింట్ సెక్రటరీస్ కే.అశోక్,కే.ప్రశాంత్ కుమార్,కోశాధికారి ఎన్.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



మచ్చ బొల్లారం డివిజన్లో సీసీ రోడ్ పనులకు భూమి పూజ చేసిన రాజ్ జితేంద్రనాథ్

## మచ్చ బొల్లారం డివిజన్ ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతా : రాజ్ జితేంద్రనాథ్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 28 ( ప్రభాత ఉదయం)**

మచ్చ బొల్లారం డివిజన్ ను7 ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతానని స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని రోడ్ నెంబర్ 2 లో 35. 5 లక్షల తో కూడిన సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతానని అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం మార్గం చూపుతానని ఆయన తెలిపారు. కాలనీ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి మాట్లాడుతూ తన డివిజన్లోని సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఎన్నో రోజులుగా పెండింగ్ ఉన్న రోడ్లకు విముక్తి కలిగించటం వలన కాలనీ వాసుల తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి ,లడ్డు సంపత్ యాదవ్, దిడ్ల స్వామి, వెంకటేష్, ఆనంద్, మధు ,దేవేందర్ కాలనీవాసులు రాయప్ప రెడ్డి, నర్సింగ్ యాదవ్ ,నిఖిల్ రెడ్డి, సత్యనారాయణ ,చరణ్, అంతోని దాస్ ,వెంకటేష్ గౌడ్, ఎంఎస్ రెడ్డి, గిరిబాబు, రమాదేవి, సూర్య కుమారి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతన అసోసియేషన్

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తా:

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,నవంబర్28(ప్రభాత ఉదయం) ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడికె రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ప్రధానంగా సంక్షేమ సంఘం సభ్యులు,కాలనీవాసులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించారు.కాలనీలో ఉన్న రోడ్లు,డ్రైనేజీ పార్కులు,అనేక సమస్యలు ఉన్నాయని,వాటి గురించి వివరించి చెప్పారు.కాలనీలో కొన్ని సమస్యలు ఉన్న విషయం వాస్తవమే అధికారులు కాలనీ విస్మరించిన విషయం తెలిసిందేనని వెల్లడించారు.తొందర్లోనే పూర్తిస్థాయిలో లక్ష్మీ గూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధిని చేస్తానని చెప్పారు.ఎల్ఐసీ ప్రాంతంలో గతంలో భూగర్భ డ్రైనేజీ నిర్మించిన రోడ్లు వేయలేదని ఎమ్మెల్యేకు చెప్పారు.ఎమ్మెల్యే ఈ మేరకు స్పందిస్తూ పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేసి రోడ్లు తొందరలోనే వేయిస్తానని కాలనీ ప్రజలకు అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు.అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. అభివృద్ధి విషయంలో పూర్తిస్థాయిలో కాలనీ అభివృద్ధి చేస్తానని చెప్పారు.

## రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు..

### పాల్గొన్న ప్రముఖులు

**రాజేంద్రనగర్,నవంబర్28(ప్రభాత ఉదయం)**



శస్త్రచికిత్సా ఆవిష్కరణలు,సాంకేతిక నైపుణ్యాభివృద్ధి,బహుళ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా వర్క్‌షాపును నిర్వహించడం జరుగుతుందని కోర్స్ డైరెక్టర్, క్లినికల్ డైరెక్టర్,సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్,న్యూరోమొడ్యులేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సయ్యద్ అమీర్ బాషా పస్పాలా అన్నారు.ఈ ప్రతిష్టాత్మక హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ ను,రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్,బంజారా హిల్స్,హైదరాబాద్, పివి నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ,రాజేంద్రనగర్, హైదరాబాద్ కు చెందిన కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తొలి ఎడిషన్ అద్భుతమైన విజయాన్ని సాధించిన స్ఫూర్తితో,రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్,పాన్ రీసెర్చ్ ఫౌండేషన్,ప్రతిష్ఠాత్మకమైన సెరెబ్రోవాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ శుక్రవారం (నవంబర్ 28)ఘనంగా ప్రారంభమైందన్నారు.మైక్రోవాస్క్యులర్,ఎండోవాస్క్యులర్ స్కిల్ ట్రైనింగ్ ఆన్ లైవ్ యానిమల్స్ అండ్ మాడ్యూల్స్' అనే అంశంపై జరుగుతున్న ఈ రెండు రోజుల కార్యక్రమం రాజేంద్రనగర్ లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ లో జరుగుతోందన్నారు.ఈ వర్క్‌షాప్‌కు దేశవ్యాప్తంగా 60 మందికి పైగా న్యూరోసర్జన్ ఫెలోలు,రెసిడెంట్లు హాజరయ్యారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్యాట్రన్లుగా ప్రముఖ న్యూరోసర్జన్,నిమ్స్ మాజీ డైరెక్టర్,శ్రీధర్ పెద్దిరెడ్డి,ఫౌండర్,సీఈఓ,రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డాక్టర్ ఐ.దినకర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పీవీఎన్ఆర్టీవీయూ వీసీ ప్రొఫెసర్ జ్ఞాన ప్రకాశ్,సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కేవీ ఆర్.శాస్త్రి,డాక్టర్ బిసిఎం.ప్రసాద్,డాక్టర్ ఎం.ఉదయ కుమార్,డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, పీవీఎన్ఆర్టీవీయూ,వర్సిటీ ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ బి.స్వాతి,సైంటిఫిక్ అడ్వైజరీ సభ్యులు,సీవీఎస్ఐ కార్యవర్గ సభ్యులు,ఫ్యాకల్టీ,నిర్వాహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

### పార్టీ ఇంఛార్జి ఆదర్శ్ రెడ్డి.. కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు నవంబర్ 28(ప్రభాత ఉదయం): రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నిర్విరామంగా కృషి చేయాలని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో రాబోయే సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మరియు గుమ్మడిదల ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, గుమ్మడిదల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని 8 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై విస్తృత చర్చ జరిపారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహరచన, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేసే చర్యలపై నాయకులు సమాలోచనలు జరిపారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం దిశగా గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలపర్చాలని, సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు.



పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి

# జిల్లా వ్యాప్తంగా మొదలైన రాజకీయ సందడి

**లక్షలు పలుకుతున్న గ్రామ సర్పంచ్ పదవులు**

**రికార్డు స్థాయిలో ఏక గ్రీవాలు**

**పెద్ద మనుషులతో మంతనాలు**

**గుడి, బడి అభివృద్ధి పనులకు డబ్బు ఇస్తామని ఆశ..**

**రూ.10 లక్షల నుంచి కోటిరూపాయాల దాకా పెట్టేందుకు ముందుకు**

**బాండ్‌పేపర్లు, డిపాజిట్ పెట్టాలంటున్న గ్రామపెద్దలు**



గద్వాల ప్రతినిధి, నవంబర్ 28 (ప్రభాత ఉదయం)గ్రామ పంచాయతీల ఎన్నికలు ఓటు హక్కు స్వేచ్ఛాయుత వాతవరణంలో నిర్వహించాలని ఎన్నికల కమీషన్ ప్రయత్నిస్తుంటే సర్పంచ్ పదవులను వేలం ద్వారా బలవంతంగా కైవసం చేసుకునేందుకు సర్పంచ్ అభ్యర్థులు, అయా పార్టీల నాయకులు ప్రయత్నించడం కొసమెరుపు. ఏకగ్రీవ గ్రామ పంచాయతీల పై నిఘా పెట్టాలని ఎన్నికల కమీషన్ ఆదేశాలను బేఖతార్ చేస్తూ గ్రామాలలో గ్రామ పంచాయతీ పదవులను వేలం పాట నిర్వహించి ఏకగ్రీవంగా ప్రకటించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల వేలంపై ప్రత్యేక పర్యవేక్షణ కరువైందని చెప్పుకోవడానికి గద్వాల జిల్లాలో మొదటి విడుతలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమే ఇందుకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. గ్రామాలలో పోటీ చేయడానికి అభ్యర్థులు సిద్దంగా ఉన్నా గ్రామాలా అబీవృద్ధి పేరుతో ఏకగ్రీవం చేస్తే డబ్బు వస్తుందన్నా ఆశతో పోటీ చేసే వారిని పోటీ చేయకుండా చేస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడిచిన పదేండ్లలో ఎంపీపీ, జడ్పీటిసి, నామినేటెడ్ పదవులు అనుభవించిన వారు సైతం గ్రామ సర్పంచులకు పోటీ చేస్తున్నారంటూ ఇన్నేండ్లు చేయని గ్రామాల అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారంటూ విమర్శిస్తున్నారు. కేవలం పదవుల వ్యామోహం తప్పా.. అభివృద్ధిపై దృష్టి సారించలేరనీ ఆరోపిస్తున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల కమీషన్ చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

**అభివృద్ధి పనులకు డబ్బు ఇస్తామని ఆశ**

.తమను ఏకగ్రీవంగా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి సొంత నిధులు ఖర్చు చేస్తామని ఆయా గ్రామాల్లోని పెద్ద మనుషుల సమక్షంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని అభివృద్ధి నోచుకోని దేవా ఆలయాల పై సర్పంచ్ అభ్యర్థులు దృష్టి సారించారు. సర్పంచ్ పోటీలో ఎవరూ పోటీచేయకుండా ఉంటే ఆలయాల అభివృద్ధికి డబ్బులు ఇస్తామని గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి తీర్మానం చేయిస్తున్నారు. దీంతో గ్రామాభివృద్ధికి ఎక్కువ నిధులు ఎవరు ఇస్తే వారినే సర్పంచ్‌గా అంగీకరిస్తామని కొన్నిచోట్ల గ్రామపెద్దలు తేల్చిచెబుతున్నారు. నామినేషన్ల ఉప సంహరణ ముగిసే వరకు ఏకగ్రీవాల కోసం ఈ బేరసారాలు జరిగే అవకాశముంది. చాలా గ్రామాల్లో నోటిమాటగా ప్రకటనలు చేస్తే కుదరదని, రూ.100 బాండ్ పేపర్‌పై రాసివ్వాలని ఆశావహులను గ్రామస్తులు డిమాండ్‌చేస్తున్నారు. మరికొన్ని చోట్ల గ్రామాభివృద్ధి కోసం ముందస్తుగా అడ్వాన్స్ డబ్బులు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ పీఠం పై కన్నేసిన ఆశావహులు తమ ఆస్తులు అమ్మడం కాని, తాకట్టు పెట్టి డబ్బులు సర్దుబాటు చేయాలంటూ బంధువులు, సన్నిహితులను కోరుతున్నారు.

**సర్పంచ్ పదవులకు వేలం**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు నుండే గద్వాల జిల్లాలో

పంచాయతీలను ఏకగ్రీవం చేసుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల్లో.. ప్రచారం ఇతర ఖర్చులు.. ఈసారి ఎక్కువ అవుతుండడంతో చాలా మంది క్యాండిడేట్లు అభివృద్ధి మంత్రాన్ని జపిస్తున్నారు. తమను ఏకగ్రీవం చేస్తే గ్రామాభివృద్ధికి పాటుపడుతామని శపథం చేస్తున్నారు.

**ఏకగ్రీవమయిన గ్రామాలివే..**

గద్వాల నియోజకవర్గం గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మండలాలోని ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవును వేలంలో దక్కించుకున్న వైనం వెలుగులోకి వచ్చింది. గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డి గ్రామ సర్పంచ్ పదవికి చాలామంది పోటీ పడడంతో వేలం నిర్వహించారు. పోటాపోటీగా సాగిన వేలం లో ఆంజనేయులు ఏకంగా రూ.57 లక్షలకు పదవిని కైవసం చేసుకున్నట్లు సమాచారం. దీంతో అతన్ని ఏకగ్రీవంగా చేసేందుకు గ్రామస్తులంతా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. అందరూ ఏకమై సింగిల్ నామినేషన్ దాఖలు చేయించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అలాగే గట్టు మండలం మిట్టదొడ్డి సర్పంచ్ పదవి కుమ్మరి శేఖర్ రూ.90 లక్షలకు, ఆరగిద్ద సర్పంచ్ పదవికి బాలకృష్ణ అనే వ్యక్తి రూ. 31లక్షలు, ముచ్చోని పల్లి గ్రామం రూ.14.90 లక్షలు, గట్టు మండలంలో తారాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా తిమ్మప్ప అనే వ్యక్తి రూ. 16.20 లక్షలకు, ముచ్చోనిపల్లి పంచాయతీ రూ.కేటిదొడ్డి మండలం చింతలకుంట గ్రామ సర్పంచ్ పదవికి రూ.38.50లక్షలు

ఉమిత్యాల తండా రూ. 12 లక్షలు(పుష్పరాజ్), గద్వాల మండలం నల్లదేవునిపల్లి (కుర్వపల్లి) రూ. 45 లక్షలకు, కొండపల్లి రూ.60లక్షలు, ఈడిగోని పల్లి గ్రామ సర్పంచ్ పదవికి రూ. 9.80 లక్షలు, పుటాన్ పల్లి సర్పంచ్ పదవికి రూ.15 లక్షలు, రెండో విడుతలో జరగాల్సిన

మల్దకల్ మండలం సద్దలోనిపల్లి సర్పంచ్ పదవికి రూ.42 లక్షలతో వేలం పాటలో ముందస్తుగా దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఏకగ్రీవమైన గ్రామాలలో గెలుపు సంబురాలు మొదలైనట్లు చర్చనీయాంశంగా మారింది.

**అభివృద్ధి పనులకు డబ్బు ఇస్తామని ఆశ**

.తమను ఏకగ్రీవంగా గెలిపిస్తే గ్రామాభివృద్ధికి సొంత నిధులు ఖర్చు చేస్తామని ఆయా గ్రామాల్లోని పెద్ద మనుషుల సమక్షంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని అభివృద్ధి నోచుకోని దేవా ఆలయాల పై సర్పంచ్ అభ్యర్థులు దృష్టి సారించారు. సర్పంచ్ పోటీలో ఎవరూ పోటీచేయకుండా ఉంటే ఆలయాల అభివృద్ధికి డబ్బులు ఇస్తామని గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి తీర్మానం చేయిస్తున్నారు. దీంతో గ్రామాభివృద్ధికి ఎక్కువ నిధులు ఎవరు ఇస్తే వారినే సర్పంచ్‌గా అంగీకరిస్తామని, మరి కొన్నిచోట్ల ఎకరాల భూములను గ్రామానికి ఇవ్వాలంటూ గ్రామపెద్దలు తేల్చిచెబుతున్నారు. నామినేషన్ల ఉప సంహరణ ముగిసే వరకు ఏకగ్రీవాల కోసం ఈ బేరసారాలు జరిగే అవకాశముంది. చాలా గ్రామాల్లో నోటిమాటగా ప్రకటనలు చేస్తే కుదరదని, రూ.100 బాండ్ పేపర్‌పై రాసివ్వాలని ఆశావహులను గ్రామస్తులు డిమాండ్‌చేస్తున్నారు. మరికొన్ని చోట్ల గ్రామాభివృద్ధి కోసం ముందస్తుగా అడ్వాన్స్ డబ్బులు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ పీఠం పై కన్నేసిన ఆశావహులు తమ ఆస్తులు అమ్మడం కాని, తాకట్టు పెట్టి డబ్బులు సర్దుబాటు చేయాలంటూ బంధువులు, సన్నిహితులను కోరుతున్నారు.

**గట్టు మండలంలో 7 గ్రామాలు ఏకగ్రీవానికి మొగ్గు**

27 గ్రామ పంచాయతీలకు గాను ఇప్పటికే 7 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవం

టాప్ లో మిట్టదొడ్డి గ్రామం రూ. 90 లక్షలు

గట్టు మండల పరిదిలోని పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ పదవుల వేలంపాట రసవతరంగా కొనసాగుతోంది. వేలం పాటలో పోటాపోటీన సర్పంచ్ అభ్యర్థులు పోటిపడరు. ఇందులో భాగంగా మిట్టదోడ్డి గ్రామ సర్పంచ్ పదవికికుమ్మరి శ్రీనివాసులు గ్రామస్తులు ఏకగ్రీవం తీర్మానం చేయగా, గ్రామాభివృద్ధికి రూ.90లక్షలు ఖర్చుపెట్టడానికి సిద్దమైనట్లు తెలుస్తోంది. అలాగే పెంచికలపాడు రూ.30.50లక్షలతో కుర్వ ఆంజనేయులు, ఆరగిద్ద సర్పంచ్ అభ్యర్థిగా బాలక్రిష్ణ రూ. 31 లక్షలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సిద్ధమయ్యారు. అత్యంతగా వెనుకు బాటులో ఉన్న గట్టు మండలంలొ రూ.90 లక్షలు డబ్బులు చెల్లించి ఏకగ్రీవం చేసుకోవడం జిల్లాలో సంచలనం సృష్టించింది. తుమ్మల పల్లి రవినాయుడు రూ.30 లక్షలు, తారపురం తిమ్మప్పగౌడ్ రూ.16.20 .లక్షలు, లింగపురం రూ.30 లక్షలు ముచ్చొనిపల్లె కుర్వ శేఖర్ రూ.14 లక్షలతో ఏకగ్రీవానికి మద్దతు తెలిపారు. ఇలా 7 గ్రామపంచాయతిలు ఎకగ్రీవంఅయినట్లు మండల ప్రజలుచర్చించుకుంటున్నారు

# శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఉత్సవ కమిటీ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ప్రభుత్వం**

**దేవాలయ చరిత్రలో గొల్ల కురుమలకు అత్యధిక ప్రాతినిధ్యం కల్పించిన తొలి కమిటీ**

**బడుగు బలహీన వర్గాలకు 90% పదవులు ఇచ్చిన ప్రభుత్వం**

**స్వార్థం కోసం కుల రాజకీయాలతో గుడి ప్రతిష్టను దెబ్బతీసే నీచమైన ఆలోచనలు మానుకోవాలి**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం): తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శైవ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి రాష్ట్రం నుండే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని, దినదిన అభివృద్ధి చెందుతూ ఆలయం ఇప్పుడు రీజినల్ జాయింట్ కమిషనర్ క్యాడర్ కార్యనిర్వహణాధికారి స్థాయికి ఎదిగింది.స్వామివారి కళ్యాణం డిసెంబర్ 14న నిర్వహించబడుతుంది ప్రస్తుతం ఉన్న ట్రస్ట్ బోర్డ్ కాల పరిమితి డిసెంబర్ 6వ తారీకుతో ముగిస్తుందని, డిసెంబర్ 14న జరిగే కళ్యాణంతో స్వామి వారి జాతర ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా జాతర నిర్వహించబడుతుందని, ఈ దేవాలయానికి ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కానీ స్థానిక సంస్థల కు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఈ కొద్ది సమయంలో ట్రస్ట్ బోర్డ్ ఏర్పాటు చేయడం సాధ్యం కాదు కాబట్టి బ్రహ్మోత్సవాల నిర్వాణ కోసం ఉత్సవ కమిటీ నీ నియమించారు.14 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటుకు నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రతిపాదించగా గౌరవ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇట్టి ప్రపోజల్ ను వెంటనే ఆమోదించి తక్షణం ఉత్తర్వులు జారీ చేసారన్నారు.శుక్రవారం కొమురవెల్లి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




విలేకరుల తో మాట్లాడుతున్న మహాదేవుని శ్రీనివాస్

కి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ కి సిద్దిపేట జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సిద్దిపేట డిసిసి అధ్యక్షులు ఆంక్ష రెడ్డి కి ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. కొమురవెల్లి దేవాలయానికి 14 మంది సభ్యులతో కమిటీని ప్రతిపాదించగా టెక్నికల్ ప్రాబ్లం వల్ల ఇద్దరు సభ్యుల పేర్లు ఆమోదించడం జరగలేదని, 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇందులో రెండు ఓసి లకు, రెండు ఎస్సి వర్గాలకు మిగతా ఎనిమిది మంది బీసీ వర్గానికి చెందిన వారికి కేటాయించడం జరిగిందని, ఆలయ చరిత్రలో ఎన్నడు లేని విధంగా గొల్ల కురుమలకు ఐదు మందికి అవకాశం ఇచ్చారన్నారు.ఇప్పుడు నియమించిన ఉత్సవ కమిటీలో 66శాతం బీసీలను నియమించారు. అలాగే టెక్నికల్ ప్రాబ్లంతో నియామకం కాలేకపోయినా రెండు పేర్లు కూడా వెనుకబడిన వర్గాలే, దేవస్థాన చరిత్రలో బీసీలకు ఎస్సీలకు కలిపి దాదాపుగా 90 శాతం పదవులను కేటాయించాలి అనే మంచి దృక్పథంతో కొమ్మురి ప్రతాప్ రెడ్డి చేసిన పనికి జనగామ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ హర్షం వ్యక్తం చేస్తుండగా, స్వార్థంతో కొంతమంది వ్యక్తులు పార్టీకి వెన్నుపోటు పొడిచిన వాళ్ళ వాళ్లకు పదవులు వస్తేనే బీసీలకు పదవులు వచ్చినట్టుగా చిల్లర మాటలు మాట్లాడుతూ కుల రాజకీయాలు చేసి దేవస్థానాన్ని అగౌరపరిచే అప్రతిష్ట పాలు చేసే విధంగా అలాగే నియోజకవర్గ ఇన్చార్జి పైన చిల్లర మాటలతో తప్పుడు భాషతో మాట్లాడడం సిగ్గుచేటు ఒక సంవత్సర కాలం పాటు ట్రస్ట్ బోర్డు కు చైర్మన్ లేకపోవడం ఎవరి వల్ల ఏ కారణం వల్ల జరిగిందో తెలిసికూడా ఎలాంటి సిగ్గు లేకుండా దొంగే దొంగ దొంగ మల్లీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని చిల్లర భాష అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తూ ఇలాంటి భాషను వాడడం మానుకోవాలని దీనిపైన అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని నేరపూరిత రాజకీయాలు బెదిరింపులతో పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడం మానుకొని పార్టీ కార్యకర్తగా పనిచేసే దిశగా మెదులుకోవాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనక శివరాజ్ యాదవ్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, చేర్యాల బ్లాక్ అధ్యక్షుడు మంజ మల్లేశం, చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, నర్మెట్ట అధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, బచ్చన్నపేట ఇంచార్జ్ హరిబాబు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, జనగామ ప్యాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు ముత్యాల యాదగిరి, చెవిటి లింగం, వంగాల కళ్యాణి, నర్మేట మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు డి. భాగ్యలక్ష్మి, చేర్యాల ఏఎంసి డైరెక్టర్ బైతి శ్రీనివాస్, ప్రస్తుతం దేవాలయంలో ఉన్న ధర్మకర్తలు, కొత్తగా నియమితమైన ఉత్సవ కమిటీ సభ్యులు కొమురవెల్లి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజ్, కొమురవెల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్, కొమురవెల్లి మండల కార్యదర్శి సార్ల లింగం, ఎస్. రమేష్, కొమురవెల్లి మండల యూత్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మాట్ల మురళి, గుండ మహేష్, ఎనిశెట్టి కిరణ్, ఉప్పల వంశీ, కొరిమి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతల రమేష్, సోషల్ మీడియా యూత్ కన్వీనర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 28(ప్రభాత ఉదయం): స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల సౌలభ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన టీ-పోల్ మొబైల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. టీ-పోల్ యాప్ ద్వారా ఓటర్లు తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే వివరాలను పరిశీలించుకోవడంతో పాటు, ఓటరు స్లిప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అలాగే టి-యాప్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని కూడా తెలియజేయవచ్చని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు ఎం.పీ.డీ.ఓలకు చేరుతాయని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్లే స్టోర్ నుండి ఈ యాప్‌ను https://play.google.com/store/apps/details? idRcom.cgg. gov.in. te_poll_telugu లింక్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## దీక్ష దివాస్ కాదు స్కామ్‌ల దివాస్ చేయండి:

**కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాసరెడ్డి**



కొత్తకోట, నవంబర్ 28(ప్రభాత ఉదయం) కవులు కళాకారులతోనే తెలంగాణ ఏర్పాటు అయిందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ జరిపే దీక్ష దివాస్ కల్వకుంట్ల వారి కమిషన్ల దివాస్ గా జరిపితే బాగుంటుందన్నారు.ఆంధ్ర పరిపాలనలో దోపిడికి గురైన తెలంగాణను వారి కుటుంబ పాలనలో దోచుకుని దాచుకున్న కెసిఆర్ దీక్ష వల్ల తెలంగాణ రాలేదని కవులు, కళాకారుల, కుల సంఘాల, ఉద్యోగులు విద్యార్థుల ఉద్యమం ఏకమై కథనరంగం ఉవ్వెత్తున దూసుకుపోయి రగిలించిన జన నినాదంతో రాష్ట్ర ఆవిర్భవించిందన్నారు. 2009 డిసెంబర్ 9న తల్లి సోనియమ్మ తెలంగాణ ఇస్తున్నట్లుగా కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.నవంబర్ 29న కెసిఆర్ దీక్ష దివాస్ పేరుతో బి ఆర్ ఎస్ సంబరాలు చేయడం సిగ్గుచేటు తెలంగాణ కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమర వీరుల కుటుంబాలను పదేళ్ల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల వారి పాలనలో జరిగిన స్కాముల దివాస్ అని ఆయన ఆరోపించారు. పదేళ్లుగా అడ్డు అదుపు లేకుండా అధికారం అడ్డుపెట్టుకొని విచ్చలవిడి రాజకీయం, స్కాములు చేసి కేటీఆర్ అడ్డగోలుగా దోచుకున్నారు.టిఆర్ఎస్ పాలనలోస్కామ్ లువేల కోట్ల విద్యుత్తు స్కామ్,కాళేశ్వరం ప్రాజెక్టులో స్కామ్, గొర్రెల పంపిణీలో స్కామ్, చేప పిల్లల స్కామ్,భూ కబ్జాలతో స్కాములు,ప్రాజెక్టులలో కమిషన్ల లక్షల అప్పులు చేసి వేల కోట్ల రూపాయలు స్కామ్ లు చేసి రాష్ట్రాన్ని దివాళి తీయించి భూములన్ని కబ్జా చేశారు.చత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు పేరట వేలకోట్ల ప్రజాధనాన్నీ దోపిడీ చేసి ఈరోజు ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నారు.రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం కలిగించారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై సభ్యత మరిచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు హర్షించారని బీఆర్ఎస్ నాయకులకు తెలియజేశారు.



## కన్నుల పండుగగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్**

**భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు**


**భక్త సంద్రంలో ముంచిన భజన గీతాలహరి**

పటాన్ చెరు నవంబర్ 28(ప్రభాత ఉదయం): అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు.అభ్యంతం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలతో ప్రాంగణం మొత్తం శోభాయమానంగా తీర్చిదిద్దారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి. ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వాంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పేటైతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఈ నెల కొమురవెల్లి దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడికి బిసి సంఘాల పిలుపు

**జాయ మల్లేశ్ కురుమ, కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి,**





జనగామ జిల్లా ప్రతినిధి,నవంబర్ 28 (ప్రభాత ఉదయం): కొమురవెల్లి మల్లన్న దేవస్థానంలో బీసీ కులాలపై జరుగుతున్న అన్యాయాన్ని తప్పుపడుతూ ఈ నెల 30న దేవస్థానం ఈఓ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు బీసీ సంఘాలు ప్రకటించిన్నట్లు కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, జాయ మల్లేశ్ కురుమ, శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ పదవి గొల్ల%-%కురుమలకు ఇవ్వాల్సిన చోట, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించడం ఎండోమెంట్స్ శాఖ అధికారుల దుర్వినియోగానికి నిదర్శనమని నాయకులు విమర్శించారు. ఈ నేపథ్యంలో గొల్ల, కురుమ సంఘాలు సహా బీసీ సబ్బండ ఉపకులాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వ ముసాయిదా విత్తన బిల్లుపై రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం

**రైతు ప్రయోజనాలు, రాష్ట్రాల అధికారాలని దృష్టి లో ఉంచుకొని సవరణ లు ప్రతిపాదిద్దాం- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తెలంగాణా కి చెందిన పది లక్షల మంది రైతులు సవరణ లు ప్రతి పాదించాలి-ఉప కులపతి అల్దాస్ జానయ్య సూచన**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బుద్వేల్, నవంబరు 28 (ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖలు సంయుక్తం గా కేంద్ర ముసాయిదా విత్తన బిల్లు-2025 పై శుక్రవారం రాజేంద్ర నగర్ లో రాష్ట్ర స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిధి గా హాజరయ్యారు. వ్యవసాయం పై రాష్ట్రాలకే అధికారం ఉందని ఆయన అన్నారు. కానీ ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారాలని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నదని మంత్రి అభిప్రాయపడ్డారు. అదే విధంగా రైతులు నష్ట పోయినప్పుడు వారికి నష్ట పరిహారం ఇచ్చే అంశం చట్టం లో లేకపోవడం దురదృష్టం అని ఆయన అన్నారు. రైతులని కంపెనీ లు మోసం చేస్తున్నప్పుడు, రైతుల పరిస్థితి అగమ్య గోచరం గా ఉన్నప్పుడు వారిని ఆదుకోవటానికి అవసరం అయిన సవరణ లని ఈ చట్టం లో ప్రతిపాదించాలని తుమ్మల సూచించారు. ఈ చట్టానికి సంబందించి రాష్ట్రాల అధికారాలు తగ్గించకుండా అదే సమయం లో రైతాంగ ప్రయోజనాల పరిరక్షణ ల ప్రధానం గా కేంద్ర ప్రభుత్వ చట్టం లో సవరణ లు ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ముసాయిదా చట్టం పై ముఖ్యమంత్రి శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి గారి తోనూ, శాసనసభ లో చర్చిస్తామని తెలిపారు.అదే విధంగా పార్లమెంట్ సభ్యుల ద్వారా పార్లమెంట్ లో గట్టి చర్చ జరిగేలా చూస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పాదించిన ము సాయిదా విత్తన చట్టం పై రాష్ట్ర, జిల్లా స్థాయి లో అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ మొదటి వారం లో ఈ అంశం పై ముఖ్య మంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి అందరి అభిప్రాయాలు తో కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయనున్నారని సురేంద్ర మోహన్ తెలిపారు. తొలుత విశ్వవిద్యాలయం ఉప కులపతి సమావేశం ఉద్దేశాలని వివరించారు. 60 ఏళ్ల తర్వాత తీసుకొని వచ్చిన ఈ చట్టం లో రైతు ప్రయోజనాల కోసం అనివార్యం గా సవరణలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణంగా కేంద్రం ఒక మోడల్ చట్టాన్ని తీసుకురావాలని, దాని పరిది లో రాష్ట్రాలు తమ స్థానిక పరిస్థితులు కి అనువైన చట్టాలు రూపొందించుకునే అవకాశం ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు విత్తన సరఫరా లో సుమారు 90 శాతం ప్రయివేటు పరిశ్రమ చేతులలోకి వెళ్లిందని జానయ్య అన్నారు. ఈ సమయం లో రైతుల ప్రయోజనాలు పరిరక్షణ కోసం చట్టాన్ని సవరించాలని అందుకోసం రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకోవాలన్నారు. ఈ చట్టానికి ఎనిమిది సవరణ లని అయన ప్రతిపాదించారు. అదే విధంగా తెలంగాణా కి చెందిన సుమారు పది లక్షల మంది రైతులు తమ సవరణ లని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని జానయ్య సూచించారు. 2004 ఆ నాటి కేంద్ర ప్రభుత్వం కూడా ఒక చట్టాన్ని ప్రతిపాదించిందని కానీ రాష్ట్రాలు, రైతు సంఘాల వత్తిడి తో దాన్ని అమలు చేయలేదని ఆయన వివరించారు. చిన్న రైతుల రక్షణ కోసం, వారికి నష్ట పరిహారం అందించే విధంగా సవరణ లు ఉండాలన్నారు. అదే విధంగా చట్టం అమలు లో ఐ కార్ సంస్థ లు, రాష్ట్రాల విశ్వ విద్యాలయాలకి పాత్ర ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు.అంతిమం గా ఒక సమతుల్య చట్టం రావాలని అల్దాస్ జానయ్య పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా చట్టం తీసుకొని రావాలని రైతు సంఘం నాయకుడు సారంపల్లి మల్లా రెడ్డి అన్నారు. రైతులకు నష్ట పరిహారం నిబంధనలు స్పష్టంగా ఉండాలని, అలాగే శిక్షలు కఠినం గా ఉండేలా చట్టం ఉండాలని ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఈ చట్టం పై విశ్వ విద్యాలయం సూచించిన సవరణ లు బావున్నాయని వడ్డే శోభనాద్రీ శ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా 2026,ఫిబ్రవరి 11,12 తేదీల్లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం పది వేల మంది రైతులతో నిర్వహించనున్న మెగా రైతు మేళా కరపత్రాన్ని విడుదల చేశారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్,వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎన్. గోపి, ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మిన్ భాషా, సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి దండా రాజి రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు రాములు నాయక్, ఆంధ్ర ప్రదేశ్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు, ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రైతు నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, పస్య పద్మ,జై పాల్ రెడ్డి, వ్యవసాయ రంగ నిపుణులు దొంతి నరసింహారెడ్డి, కన్నెగంటి రవి, అరిబండి ప్రసాద్ రావు,రామాంజనేయులు, వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, రైతులు,విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం విత్తన విభాగం సంచాలకులు ఎం. నగేష్ కుమార్ చట్టానికి సంబందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ ఈ ఐ సంచాలకులు జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమం వ్యాఖ్యత గా వ్యవహరించారు. పరిశోధనా సంచాలకులు మరాఠి బలరాం వందన సమర్పణ చేశారు.



## గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ నూతన అసిస్టెంట్ ఇంజనీర్‌గా హర్షవర్ధన్

రాజేంద్రనగర్, నవంబర్ 28(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ సెక్షన్ నూతన అసిస్టెంట్ ఇంజనీర్ గా పి హర్షవర్ధన్ బదిలీపై వచ్చాడు. ఇక్కడ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రవీందర్ ఏ డి ఈ గా పదోన్నతి పొంది బదిలీ అయ్యాడు. రవీందర్ స్థానంలో హర్షవర్ధన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా బదిలీపై వచ్చాడు. శుక్రవారం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన హర్షవర్ధన్ ను విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అజీమ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఏ ఈ హర్షవర్ధన్ ను సన్మానించిన వారిలో కాంట్రాక్టర్ వాసుదేవ రెడ్డి, లైన్ మెన్ లు యాదయ్య, తదితరులు ఉన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకుడు పూలే :

**నీలం మధు ముదిరాజ్.**

**పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..**



పటాన్ చెరు నవంబర్ 28(ప్రభాత ఉదయం) : మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని నీలం నివాసంలో ఆయన చిత్రపటానికి పూలు వేసి మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి నీలం మధు ముదిరాజ్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు పూలే అని అన్నారు, మహిళా విద్య, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ వల్ల సమాజంలో ఉన్న అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు కారణమైంది అన్నారు, ఆయన చూపిన బాట సమాజనికి అనుచరణీయం అని నీలం మధు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్జు, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ వరి పరిశోధన సంస్థలో ముగిసిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



రాజ్యాంగ దినోత్సవం ముగింపు సమావేశంలో పాల్గొన్న జాతీయ వరి పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, శాస్త్రవేత్తలు



డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం ను సన్మానిస్తున్న డాక్టర్ చిన బాబు నాయక్

బుద్వేల్, నవంబరు 28 (ప్రభాత ఉదయం) : భారత రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలు దేశ అభివృద్ధిలో కీలకమని అగ్రి బయోటెక్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ వై జి ప్రసాద్ అన్నారు. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు రాజేంద్రనగర్ లోని భారత వ్యవసాయ పరిశోధన మండలి కి చెందిన జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) లో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వై.జి ప్రసాద్ మాట్లాడుతూ, శాస్త్రీయ సంస్థల సేవలలో కూడా స్వేచ్ఛ, సమానత్వం ఉండాల్సిందేనన్నారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యాన్ని నడిపించేది రాజ్యాంగమేనన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాం గ సూత్రాలను పాటించాలన్నారు. ఐఐఆర్ఆర్ ప్రధాన పరిపాలనాధికారి డాక్టర్ శితాంశు కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగ సూత్రాలను పాటించడంలో పౌరులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్నారు. ఐఐఆర్ఆర్ సీనియర్ శాస్త్రవేత్త, కార్యక్రమ నోడల్ ఆఫీసర్ డాక్టర్ చినబాబు నాయక్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడకలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు శాస్త్రవేత్తలు, ఉద్యోగులకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కె వి రాఘవేంద్ర, డాక్టర్ జేసుదాస్, డాక్టర్ సువర్ణరాణి, డాక్టర్ శైలజ, డాక్టర్ శృతి తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సిహెచ్ లావణ్య

## పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలి: డాక్టర్ లావణ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 28 ( ప్రభాత ఉదయం ) పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను విధిగా అందించాలని డాక్టర్ లావణ్య అన్నారు. శుక్రవారం డిఎంహెచ్వో గా పదవీ బాధ్యతలు తీసుకున్న డాక్టర్ సిహెచ్ లావణ్య మొదటిసారిగా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను విధిగా అందించాలని డాక్టర్ సిహెచ్ లావణ్య అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో మాట్లాడి వైద్య సేవలపై వారిని అడిగరు. వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు. కుక్క కాటుకు మందులను అందుబాటులోకి తేవాలని వారికి సూచించారు. పదోన్నతి పొందిన డాక్టర్ సిహెచ్ లావణ్య ను అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రేమ, అమృత వైద్య సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్, ఎం ఎ నయీమ్ తదితరులు



దళిత సంఘాల నాయకులు



రాజేంద్రనగర్ లో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, తదితరులు

బుద్వేల్, నవంబరు 28 (ప్రభాత ఉదయం) : తాడిత, పీడిత, అణగారిన వర్గాలతో పాటు మహిళల సంక్షేమం కోసం 150 సంవత్సరాల క్రితమే అలోచించి పోరాటాలు చేసిన గొప్ప దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ కొనియాడారు. జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ సర్కిల్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కె క్రిష్ణమాచారి ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తలారి మల్లేశ్, డైరెక్టర్ బండారి శంకర్, ఉత్సవాల కమిటీ నాయకులు కె క్రిష్ణమాచారి, బంగి శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్ యాదవ్ పాల్గొని జ్యోతిరావు పూలే చేసిన మేలు లను వివరించారు.



## ప్రతి ఒక్కరూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి: నాగ శేషు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా సర్కిల్ ) నవంబర్ 28 ( ప్రభాత ఉదయం ) ప్రతి ఒక్కరు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని నాగ శేషు అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా సైనికపురి చౌరస్తా లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొబ్బరినూరి నాగశేషు కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ మల్కాజిగిరి అగ్రికల్చర్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ గారు ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొబ్బరి నూరి నాగరాజు, మల్లారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, షాబుద్దీన్, రాకేష్ యాదవ్, నరేందర్ గౌడ్, సోమనాథ్ , నాగరాజు యాదవ్, రిజ్వాన్ ఖాన్, మనోజ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద లావాదేవీలు వేంటనే ప్లాగ్ చేయాలి

**సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి**





సమావేశానికి హాజరైన బ్యాంకు అధికారులు

శేరిలింగంపల్లి : నవంబర్ 28, (ప్రభాత ఉదయం)అనుమానస్పద లావాదేవిలను వెంటనే ఫ్లాగ్ చేయాలని బ్యాంకు అధికారులకు సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతి సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంక్ అధికారులతో సీపీ మోహంతి సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్యాంకు అధికారులు పోలీసుల మధ్య సమాచార మార్పిడి సైబర్ నేరాల కేసుల్లో త్వరితగతిన ఛేదించడమే ప్రధాన లక్ష్యంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోవడం శోచనీయమన్నారు. నఖిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు ఆన్‌లైన్ స్కాములు ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో ప్రజలు కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బులను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంప్రదాయ మోసాల కంటే సైబర్ మోసాలలోనే ప్రజలు ఎక్కువగా డబ్బు నష్టపోతున్నారన్నారు. కాబట్టి బాధితులు తమ డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకులు బలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్ని సూచించారు. అకౌంట్ ఫ్రీజ్ స్థితి నిర్ధారణ బ్యాంక్ అకౌంట్ డీఫ్రీజ్ అభ్యర్థనల్లో ఆలస్యం కారణంగా పోలీసుల దర్యాప్తులో అడ్డంకిగా మారుతోందన్నారు. బ్యాంకులు అకౌంట్ స్టేట్‌మెంట్లు, కేవైసీ వివరాలు పంపించడంలో ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు బ్యాంకులు సకాలంలో స్పందించి పోలీసులకు సహకరించాలన్నారు. ఖాతా ఫ్రీజ్ అయిన తర్వాత ఎలాంటి డెబిట్ లావాదేవీలు జరగకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలను వెంటనే ఫ్లాగ్ చేయాలని మ్యూల్ అకౌంట్లను గుర్తించడంలో బ్యాంకులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కేవైసీ ప్రక్రియలు కఠినంగా ఉండాలని కోరారు. ఫ్రిజ్ అయిన అకౌంట్ స్టేట్‌మెంట్లు ఎక్సెల్ ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు. ప్రతి బ్యాంకులో ప్రత్యేక సైబర్ క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. నోడల్ ఆఫీసర్లు వారి బ్యాకప్ సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్రీజ్ డీఫ్రీజ్ అభ్యర్థనలు స్టేట్‌మెంట్లు కేవైసీ వివరాలు 3 రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు సిబ్బందికి సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయంగా ఉండేలా బ్యాంకింగ్ శాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇవ్వాలని కోరారు. బ్యాంకులు పోలీసుల సమన్వయంగా పనిచేస్తే సైబర్ దర్యాప్తులు వేగవంతమవుతుందని స్పష్టం చేశారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తమ బ్యాంకు ఖాతాలను సరిచూసుకోవాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులకు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటి డీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీలు, ఏసీపీలు, వివిధ బ్యాంకు అధికారులు, ఇన్ స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608